

ఐక్యతను చాటేందుకే తిరంగా ర్యాలీ

చర్లపల్లి: ఈసీఐఎల్ చౌరస్తా నుంచి కుషాయిగూడ వరకు తిరంగయాత్ర నిర్వహిస్తున్న నాయకులు

వినాయకనగర్ డివిజన్ వాజ్‌పేయినగర్‌లోని ప్రభుత్వ కళాశాలలో హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, విద్యార్థులు

చర్లపల్లి, ఆగస్టు 14: దేశ ఐక్యత చాటుకునే విధంగా ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు పలు కార్యక్రమాలు చేపడుతున్నామని మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని ఈసీఐఎల్ చౌరస్తా నుంచి కుషాయిగూడ వరకు బుధవారం తిరంగాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ పిలుపు మేరకు నిర్వహించిన తిరింగా యాత్రకు విశేష ఆదరణ లభించందన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ బీజేపీ అధ్యక్షుడు నాథం, నాయకులు సురేందర్ రెడ్డి, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శివెంకట చలం, లక్ష్మణ్‌గౌడ్, ఆనంద్‌గౌడ్, సందీప్ యాదవ్, పవన్‌కుమార్, నాగమణి, బ్రహ్మచారి, రామకృష్ణగౌడ్, నవీన్, దయానంద్, రాంబాబు,వివేక్,అనిల్,విద్యార్థులుఉన్నారు.

● మల్కాజిగిరి: మచ్చబొల్లారంలోని సాయి కిడ్స్ స్కూల్ విద్యార్థులు బుధవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాలను పట్టుకుని దేశ భక్తి గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే శ్రీధర్, ప్రిన్సిపాల్ అనిత, మల్లికార్జున్ గౌడ్, అజయ్‌రెడ్డి, వెంకటేష్, మల్లికార్జున్‌యాదవ్, ఆనంద్, ప్రకాశ్ చౌదరి, అరుణ్‌రాజ్, నవీన్, రమేశ్, యశ్వంత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

● ఘట్‌కేసర్:బీజేపీ,యువ మోర్చా ఆధ్వర్యంలో ఘట్‌కేసర్‌లో బుధవారం హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ పీ సుదర్శన్‌రెడ్డి,బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు వి.హన్‌మాన్,పోచారం మున్సిపాలిటీ అధ్యక్షుడు సురేష్ పాల్గొన్నారు.

● నేరేడ్‌మెట్: ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు తిరంగా ర్యాలీని నిర్వహిస్తు న్నామని వినాయకనగర్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. బుధవారం వినాయకనగర్ డివిజన్ వాజ్‌పేయినగర్‌లోని ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ సంగి రమేశ్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరం గా ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ జగన్, డాక్టర్ చంద్రయ్య, గుణాకర్, డాక్టర్ అహల్య, డాక్టర్ సరిత, ఉన్నారు.

మల్కాజిగిరిలో..

సిటీబ్యూరో, ఆగస్ట్ 14(నమస్తే తెలంగాణ): జీహెచ్ఎంసీ పరిధిలోని మల్కాజిగిరి జిల్లాలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, సంగీత్, నాటక అకాడమీ, ప్రజాపరిషత్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా... భారీ ర్యాలీ నిర్వహించారు. వక్తల ప్రసంగం, బుల్లి తెర నటులు మల్లాది భాస్కర్ టీమ్ వివిధ స్కిట్‌లను ప్రదర్శించారు. దాదాపు 200మంది కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రైవేటు కాలేజీ అసోసియేషన్ ప్రెసిడెంట్ రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, ప్రజా పరిషత్ ఎడిటర్ లక్ష్మి నివాస్ గద్దె తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: ఎమ్మెల్యే

మల్కాజిగిరి, ఆగస్టు 14: మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మల్కాజిగిరి డివిజన్ పటేల్‌నగర్‌లో రూ.38 లక్షలతో నిర్మించిన మహిళా భవన్‌ను ఎమ్మెల్యే ప్రారంభిచారు. విష్ణుపురి కాలనీలో రూ.1.97కోట్లతో నిర్మిస్తున్న బాక్ డ్రైన్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో అల్వాల్‌కు చెందిన శ్రీధర్‌కు రూ.60 వేలు, చందారాణికి రూ.10,5 వేలు, రజినీకాంత్‌కు రూ.55,5వేలు, నిఖితకు ర.14వేలు, చంద్రకళకు రూ.60వేలు, ఆనంద్‌రావుకు రూ.60వేలు, వినాయక్‌నగర్‌కు చెందిన కృష్ణారెడ్డికి రూ.15వేలు, మచ్చబొల్లారానికి చెందిన విక్‌కు రూ.45వేలు, వెంకటాపురానికి చెందిన విజయకు రూ.33వేల సీఎంఆర్ చెక్కులను ఎమ్మెల్యే వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి తన వంతు చేయూతనిస్తానని అన్నారు. మహిళా భవన్‌లో కుట్టు శిక్షణతో పాటు స్వయం ఉపాధికి శిక్షణ ఇస్తామని అన్నారు. వరదముంపు రాకుండా బాక్స్ డ్రైన్‌లను నిర్మిస్తున్నామని, యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేస్తామన్నారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందజేస్తామని, మల్కాజిగిరిలోని ప్రభుత్వ దవాఖానలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో ఏఈ దీపక్, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, అంజయ్య, మురుగేష్, ప్రదీప్, ఉపేందర్, సతీష్, శ్రీకాంత్, జనార్దన్, ప్రేమలత, చంద్రకళ పాల్గొన్నారు.

పటేల్‌నగర్‌లో నిర్మించిన మహిళా భవన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేస్తున్న మహిళలు

కీసరగుట్ట ఆలయంలో ప్రముఖుల పూజలు

కీసర, ఆగస్టు 14: కీసరగుట్ట ఆలయాన్ని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజరామయ్యర్, దేవదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ హన్మంత్‌రావు బుధవారం సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. అంతకు ముందు ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ, వేదపండితులు ఘనంగా వారికి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం కీసరగుట్టలో అభివృద్ధి అంశాల గురిం చి ఆరా తీశారు.ఆలయ ప్రాంగణంలో ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజరామయ్యర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ హన్మంత్‌రావును ఘనంగా సత్కరించి వేదపండితుల చేత ఆశ్వీచనం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ సుధాకర్‌రెడ్డి, ధర్మకర్తలు నారాయణశర్మ, వెంకటేశ్ పలువురు పాల్గొన్నారు.

కీసరగుట్ట ఆలయంలో ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజరామయ్యర్, దేవాదాయ కమిషనర్‌ను సన్మానించిన వేదపండితులు

నారాయణమ్మ మృతి పార్టీకి తీరని లోటు

జవహర్‌నగర్, ఆగస్టు 14: కామ్రేడ్ నారాయణమ్మ మృతి విప్లవోద్యమానికి తీరని లోటని, ఉద్యమకారులను తల్లిలా ఆదరించిన ఆమె సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని ఐఎఫ్‌టీయూ(శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి అన్నారు. అనారోగ్యంతో కామ్రేడ్ నారాయణమ్మ బుధవారం మరణించిందని తెలియడంతో జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నారాయణమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా షేక్ షావలి మాట్లాడుతూ ఉద్యమంలో అటుపోటులను ఎదుర్కొని పలువురికి ఆదర్శంగా నారాయణమ్మ నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, సునీత, చిట్టెమ్మ, నరేందర్, శ్రీధర్, సురేందర్, బిట్టు తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

కీసర, ఆగస్టు 14: ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ వెంకటయ్య హెచ్చరించారు. మండలంలోని చీర్యాల్ గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలో బుధవారం యాంటీ ర్యాగింగ్‌పై ఇంజినీరింగ్ విద్యార్థులతో కలిసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఇంజినీరింగ్‌లో విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్ కోసం ముందుకెళ్లాలి తప్పా ర్యాగింగ్ పేరుతో తోటి స్నేహితులను అవమానించడం చట్టవిరుద్ధమైన చర్య అని అనారు. ప్రతి విద్యార్థి సోదర భావంతో నడుచుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ రవీందర్‌రెడ్డి, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

17 నుంచి సాయిబాబా విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవాలు

ఉప్పల్,ఆగస్టు14:సంతోషిమాతా సాయిబాబా మందిరంలో ఉయలలో పడుకున్న సాయి బాబా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం నిర్వహించనున్నట్లు సాయి బాబా ఆలయ కమిటీ చైర్మన్ ఎంఎల్.కాంతారెడ్డి తెలిపారు. ఈ మేరకు హబ్సిగూడ రవీంద్రనగర్‌లోని సాయిబాబా ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల17 నుంచి 19 వరకు ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మూడు రోజుల పాటు 11 మంది వేదపండితులచే ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు పూజలుఉంటాయన్నారు. ఈ ఉత్సవానికి భక్తులు పెద్దసంఖ్యలో హాజ రై బాబా ఆశీస్సులు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ సునీల్‌కుమార్, కోశాధికారి జగన్‌మోహన్‌రెడ్డి, అర్చకులు పద్మనాభశాస్త్రీ పాల్గొన్నారు.

18న ఉచిత వైద్య శిబిరం

ఘట్‌కేసర్,ఆగస్టు14: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కొండాపూర్‌లో ఈనెల 18న ఉచిత వైద్య శిబిరాన్ని నీలిమా దవాఖాన ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు దవాఖాన ప్రతినిధులు తెలిపారు.కొండాపూర్‌లోని వార్డు కార్యాలయంలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఈవైద్య శిబిరం ఉంటుందని అన్నారు.

బదిలీపై వెళ్లిన అధికారులకు వీడ్కోలు

శామీర్‌పేట, ఆగస్టు 14: శామీర్‌పేట తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా ప్రసన్నలక్ష్మి, ఆర్ఐకుమార్‌గా ఉత్తమ సేవలందించడంతో పాటు ప్రజలు మెరుగైన సేవలు అందించారని తహసీల్దార్ యాదగిరిరెడ్డి కొనియాడారు. బుధవారం శామీర్‌పేట తహసీల్దార్ కార్యాలయంలో వారు బదిలీపై వెళ్లడంతో వారిని సిబ్బందితో కలిసి సన్మానించి వీడ్కోలు పలికారు.

నిరసన ర్యాలీ

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న హింసఖాండకు నిరసనగా మండల పరిధిలోని అలియాబాద్ గ్రామంలో బుధవారం రాత్రి రామాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి కొవ్వత్తుల ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు. –శామీర్‌పేట, ఆగస్టు 14

అనుమానాస్పదంగా గృహిణి ఆత్మహత్య

మల్కాజిగిరి, ఆగస్టు 14: అనుమానాస్పద స్థితిలో గృహిణి ఆత్మహత్య చేసుకున్న ఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం... మౌలాలి అంబేద్కర్‌నగర్‌కి చెందిన ముకర్రం రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు. రెండు సంవత్సరాల కిందట రేష్మబేగం (28)తో వివాహమైంది. ఆర్థిక ఇబ్బందులతో తరచూ భార్యభర్తలు గొడవలు పడుతున్నారు. గొడవల కారణంగా రేష్మబేగం మానసికంగా ఆందోళనచెంది మంగళవారం రాత్రి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కూతురు రేష్మబేగం మృతికి భర్త ముకర్రం కారణమని తల్లి రజియా బేగం పోలీసులకు ఫిర్యాదు చేసింది.పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ మార్చురికి తరలించారు.

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

ఉప్పల్, ఆగస్టు 14: ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ఉప్పల్ భగాయత్‌లో అక్రమ నిర్మాణాలను బుధవారం కూల్చివేశారు. టౌన్‌ప్లానింగ్ విభాగం ఆధ్వర్యంలో అనుమతులు లేకుండా నిర్మించిన నిర్మాణాలను తొలగించారు. నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా పేర్కొన్నారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈమేరకు అక్రమ నిర్మాణాలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

హిందూ,మైనార్టీలపై దాడులకు నిరసన

కాప్రా, ఆగస్టు 14: బంగ్లాదేశ్‌లో హిందూ మైనార్టీలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ , అక్కడి హిందువులకు బంగ్లాదేశ్ ప్రభుత్వం తగిన రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ కాప్రా ఈద్గాకమిటీ అధ్యక్షులు ఎం.కే. బద్రుద్దీన్ ఆధ్వర్యంలో కాప్రా తహసీల్ కార్యాలయం ఎదురుగా బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఈద్గాకమిటీ ఉపాధ్యక్షుడు, జైజవాన్ కాలనీ మజీద్ ఉపాధ్యక్షుడు ఎస్.ఏ.రహీమ్, వంపుగూడ మజీద్ అధ్యక్షుడు షేక్ సలీం, ముత్తవల్లి చాంద్ భాయ్, గౌస్, మహ్మద్ రహమాన్ షరీఫ్, నూరుద్దీన్, జిలానీ, పర్వేజ్, అమ్మద్, మస్కత్, రాజుగౌడ్, సోమయ్య పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలన

మల్లాపూర్, ఆగస్టు 14: మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ రాజీవ్‌నగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బీఈఎల్ కంపెనీ సహకారంతో జరుగున్న పనులను బుధవారం బీఈఎల్ కంపెనీ అధికారులు ఏజీఎం రవి, డీజీఎం జగదీష్,వెంకటాచారితోకలిసి కార్పొరేటర్ జె.ప్రబుదాస్‌పరిశీలించారు.

మహనీయుల జాతర కరపత్రం ఆవిష్కరణ

కాప్రా, ఆగస్టు 14: బీపీ మండల్ జయంతిని పురస్కరించుకొని నగరంలోని రవీంద్రభారతిలో ఈనెల 25న నిర్వహించే 'మహనీయుల జాతర'ను విజయవంతం చేయాలని సామాజిక న్యాయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ జమ్మిగడ్డలో మహనీయుల జాతర కరపత్రాన్ని ఆవిష్కరించారు.కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో కృష్ణప్రసాద్‌బాబు, జగన్మోహన్‌రావు, కర్రెమల్లేశం, ప్రసాద్, ఎస్ఏ రహీం, గగన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాల విద్యార్థుల స్టడీ టూర్

ఉప్పల్, ఆగస్టు14: ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విభాగం విద్యార్థినీవిద్యార్థులు బుధవారం స్టడీ టూర్‌కు వెళ్లారు. బోడుప్పల్‌లోని సీఎస్ఐఆర్, సీఐఎంఏపీ పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు. పరిశోధనలపై శాస్త్రవేత్తలు విద్యార్థులకు వివరించారు. పలు ఉత్పత్తులపై సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జీవీ.కిరణ్‌బాబు, కళాశాల ప్రిన్సిపల్ డా.కె.విజయ్ కుమార్, వృక్షశాస్త్ర విభాగాధిపతి డా.ఆర్.చంద్రసాగర్, జంతుశాస్త్ర విభాగాధిపతి డా.ఏ.రవిప్రసాద్, కెమిస్ట్రీ హెడ్ కె.గీత, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్ ఆర్ఎస్ దరఖాస్తులపై దృష్టి పెట్టాలి

అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 14: ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై దృష్టి పెట్టాలని అదనపు కలెక్టర్‌రాధికాగుప్తా అన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం ఎల్ ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనపై ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ స్థానిక సంస్థలు(యుఎల్‌బీలు), గ్రామ పంచాయతీల్లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనపై దృష్టి పెట్టాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, పంచాయతీ అధికారులతో కూడి న బృందాలుగా ఏర్పాటు చేసి మొబైల్ ఫోన్ ద్వారా ఆన్‌లైన్‌లో పొందుపరచడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పక్కాగా సర్వే చేయడానికి, సులభంగా పరిష్కారానికి శిక్షణతో కూడిన సూచనలు అందించారు. కార్యక్రమంలో రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్, ఇరిగేషన్, పంచాయతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన

శంకుస్థాపనలో పాల్గొన్న మేయర్ అజయ్‌యాదవ్, కార్పొరేటర్లు

బోడుప్పల్, ఆగస్టు14 : బోడుప్పల్ నగరపాలక సంస్థను అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలుపడానికి కృషిచేస్తున్నట్లు మేయ ర్ తోటకూర అజయ్‌యాదవ్ అన్నారు. బుధవారం నగరపరిధిలోని 28వ డివిజన్ పెంటారెడ్డి కాలనీలో రూ.6లక్షలతో నిర్మించనున్న పార్కు ప్రహరీనిర్మాణ పనులు, 25వ డివిజన్ ఇందిరానగర్ కాలనీలో రూ.10లక్షల నిధులతో చేపట్టనున్న సీసీరోడ్డు నిర్మాణపనులను డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతికిశోర్‌గౌడ్, కార్పొరేటర్లతోకలిసిప్రారంభించారు.

విదేశీ విద్యానిధికి దరఖాస్తుల ఆహ్వానం

కాప్రా, ఆగస్టు 14: అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకం కింద ఎస్సీ విద్యార్థులు ఉపకార వేతనాల కోసం బుధవారం నుం చి అక్టోబర్ 13వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఏఎస్ రావునగర్‌లోని ఉప్పల్ ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అదనపు సంచాలకురాలు డి.ఉమాదేవి ప్రకటన విడుదల చేసిందని తెలంగాణ ఈపాస్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మంత్రి పొంగులేటిని కలిసిన ఆటో క్యాబ్ డ్రైవర్లు

మంత్రి పొంగులేటికి వినతిపత్రం అందజేస్తున్న క్యాబ్ డ్రైవర్లు

ఉప్పల్, ఆగస్టు 14: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆటో క్యాబ్ డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో ఇర్షాద్‌ఖాన్(ఉప్పల్ ఖాన్) సహకారంతో బుధవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిశారు. పెరిగిన చార్జీలకు అనుగుణంగా మీటర్ చార్జీలు పెంచాలని, ఆటో క్యాబ్ డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. కార్మికులకు ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీనివాస్, ఆటో క్యాబ్ డైవర్లు పాల్గొన్నారు.

ఇంద్రానగర్‌లో కార్పొరేటర్ పర్యటన

స్థానికుల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ శ్రీవాణి

రామంతాపూర్,ఆగస్టు 14 : రామంతాపూర్ డివిజన్‌లోని ఇంద్రానగర్ మెట్లగల్లీ తాగుబోతులకు అడ్డాగా మారిందని స్థానికులు బుధవారం ఇంద్రానగర్ పర్యటనకు వచ్చిన కార్పొరేటర్ శ్రీవాణికి ఫిర్యాదు చేశారు. ప్రధాన రోడ్డుకు ఆనుకొని ఉండడం వల్ల తాగుబోతులు మెట్లపైన కూర్చొని మద్యం తాగుతున్నారని, చైన్ స్నాచింగ్‌లు, అమ్మాయిల పట్ల పోకిరీలు అసభ్యంగా ప్రవర్తిస్తున్నారన్నారని తెలిపారు. వీటిని అరికట్టాలని కార్పొరేటర్‌ను కోరారు. సమస్య మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ డీఈ సరిత,ఏఈ ఆనంద్, స్థానికులు పాల్గొన్నారు.

స్ట్రామ్ వాటర్‌పైపు లైన్ పనులు పరిశీలన

శ్రీనివాసపురంలో స్ట్రామ్ వాటర్ లైన్ పనులను పరిశీలించిన జడ్సీ

రామంతాపూర్:రామంతాపూర్ డివిజన్‌లోని శ్రీనివాసపురం, రామ్ శంకర్ కాలనీలలో రూ.77 లక్షలతో చేపట్టిన స్ట్రామ్ వాటర్‌లైన్ పనులను జోనల్ కమిషర్ హేమంత్ కేశవ్ పాటిల్‌చ కార్పొరేటర్ బండారు శ్రీవాణితో కలిసి బుధవారం పరిశీలించారు. డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ నాగేందర్,డీఈచందన,బీజేపీ నాయకులు నారాయణదాసు కాలనీవాసులు ఉన్నారు.